
సత్యమేజయం
నిర్మాత: టి.సి.సుబ్బన్న దర్శకత్వం: పి.వి.రామారావు B.A.

-: టెక్నిషియన్సు :-

కథ - మాటలు	:	జి. కె. మూర్తి
పాటలు		డా॥ సి. నారాయణరెడ్డి, శ్రీ శ్రీ, జి. కె. మూర్తి
ఛాయాగ్రహణం	:	కన్నప్ప
కళ	:	నాగరాజన్
ఎడిటింగ్	:	మార్తాండ్, బాలు
నృత్యం	:	చిన్ని, సంపత్, చోప్రా రాజు, జయరామ్
మేకప్	:	భద్రయ్య, సాంబశివరావు
దుస్తులు	:	నారాయణరావు
స్టంట్సు	:	వై. శివయ్య
స్టుడియో	:	గోల్డెన్, శారద
సాంగ్సు రికార్డింగ్	:	ఎస్. పి. రామనాథన్, (R.C.A.)
ప్రాసెసింగ్	:	గోల్డెన్ లాబ్
ఆఫీస్ మేనేజర్సు	:	టి. ఎస్. వాసు, టి. వి. రావు, పి. వి. రమణయ్య పి. క్రిష్టయ్య
ప్రొడక్షన్ మేనేజర్	:	కె. రాఘవ
సహదర్శకుడు	:	టి. ఎస్. మూర్తి

సంగీతం — దర్శకత్వం

S. P. కోదండపాణి * P. V. రామారావు

నిర్మాత : T. C. సుబ్బన్న

సత్యమే జయం



కొండల్లో కోనల్లో ఆనందంగా విహరించే మాలను ఆపదలో ఆదుకుంటాడు సువర్ణగిరి యువరాజు రాజా. కళ్ళు కృతజ్ఞతతో మెరసిపోయిన మాటల్లో తన వివరాలను మభ్యపెట్టి మెల్లగా తప్పుకుంటుంది మాల. ఆమెను అన్వేషిస్తూ ఒక గుహలో ప్రవేశించిన రాజా అచ్చటి వారితో కత్తియుద్ధంలో కలబడతాడు. సమయానికి మాల వచ్చి తన ప్రాణదాతగా తండ్రి దేవరాయలకు, సోదరుడు విక్రమ్‌కు, పరివారానికి పరిచయం చేస్తుంది. తమ స్థావరాన్ని ఎవరికి తెలుప వద్దనీ తిరిగి ఎన్నడు అచ్చటికి రావద్దనీ కట్టడిచేస్తూ పొలిమేరలో పొంచివున్న తెల్లమూకలను గురించి యువరాజును హెచ్చరిస్తాడు దేవరాయలు.

కోటలో మహామంత్రి రాణితో మంతనాలాడుతూ యువరాజు వివాహప్రసక్తి తెచ్చి తనకుమార్తె సునందను కోడలుగా స్వీకరించమని ప్రార్థిస్తాడు మహామంత్రి. మాలకు మనసులో యువరాజే నిలిచాడు. ప్రియురాలికి అంకితమైన హృదయాన్ని వెతుక్కుంటూ రాజా మళ్ళీ అడవికి చేరాడు. ప్రేమకు అంతరాలు లేవన్న ప్రియుని కౌగిలిలో కరిగిపోతుంది మాల.

మహారాణి యువరాజువద్ద పెళ్లిప్రసక్తి తెస్తుంది. సునందను తాను సోదరిగా భావిస్తున్నానన్న యువరాజు మాటలువిన్న మంత్రి అతనిపై పగబట్టి, దళపతిని చేరదీసి తెల్లవాళ్ళతో కుతంత్రాలు సాగిస్తాడు.

రాజా ప్రేమగాథ తెలుసుకొన్న సునంద మాలను చూడాలని అడవికి బయలు దేరుతుంది. వారిద్దరిని చూచిన మాల రాజాను అపార్థం చేసుకుంటుంది. మాలను అన్వేషిస్తున్న రాజాను దేవరాయలు మందలిస్తాడు.

ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తున్న సునంద చూపులు విక్రమ్ పట్ల చిక్కుపడతాయి. తొలి సమాగంలోనే వారిద్దరిలో వలపులు తొంగిచూస్తాయి.

మంత్రి దళపతీ తెల్లవాతి విడిదికి వెడుతూండగా మాల వారిని వెంబడిస్తుంది. మారు వేషంలో గుడారంలో ప్రవేశించి వాళ్ళమంత నాలు వింటుంది. యువరాజు శయనాగారాన్ని మందుగుండుతో ప్రేల్చి అతడ్ని మట్టు పెట్టడానికి వారు కుట్ర పన్నుతారు. మాలను అనుమానించిన తెల్లదొర ఆమె పారిపోవడంచూచి ఆమెపై పిస్తోలు ప్రేలుస్తాడు. చేతికి గాయంతగిలినా లెక్క చేయక రాజవంశరక్షణకై కోటవైపుకు సాగిపోతుంది మాల.

మంత్రి కుతంత్రాలు దుబాసీవల్ల తెలుసుకున్న దేవరాయులు తన అనుచరులద్వారా రహస్య మార్గాన యువరాజును కోటనుండి తప్పించి తమ నివాసానికి చేరుస్తాడు. కోటలో మారువేషంలో తిరుగుతున్న మాలను మహామంత్రి గుర్తిసాడు. వెంటాడుతున్న సైనికులను తప్పించుకొని మాల అగడ్తలో దూకి అంతకుముందే తెల్లవాళ్లు అమర్చిన మందుగుండు తీగను లాగివేసి వాళ్ల ప్రయత్నాన్ని భగ్నం చేస్తుంది.

హఠాత్తుగా యువరాజు కోటనుండి అదృశ్యం కావడంతో మహారాణి ఆందోళన చెందుతుంది. అతడ్ని వెతుకుతూ సునంద అడవికి వెళ్లి విక్రమ్‌వల్ల యువరాజు క్షేమాన్ని తెలుసుకోవడమేగాక తన తండ్రి నిజస్వరూపాన్ని కూడా గ్రహిస్తుంది. ఇరవై సంవత్సరాల క్రితము మహారాజును హత్యచేసి ఆ నేరాన్ని మంత్రి దేవరాయులపై

మోసి, అతనిని అడవులపాలు జేసినది తన తండ్రేనని తెలుసుకుంటుంది. తనకుకూడా ఆశ్రయమిచ్చి దేశసేవా భాగ్యము చేకూర్చమని దేవరాయలను వేడుకుంటుంది. దేవరాయ లామెను దీవించి కోటలోనే వుంటు విక్రమ్ ద్వారా తమకు వేగుపంపమని ఆదేశిస్తాడు.

ప్రేమడోలికలనూగే మాలా యువరాజులను తెల్ల సైనికులు చుట్టుముట్టి నిర్బంధిస్తారు. రాజా సైనికులతో పోరాడి తప్పించుకొని కోటను చేరుకుంటాడు. తెల్లవాళ్లను మట్టుపెట్టి మాలను రక్షించడానికి మహారాణి అనుజ్ఞకోరగా, అందుకామె నిరాకరిస్తుంది. ఒక సామాన్య బాలికకోసం బలవంతుడైన శత్రువును రెచ్చగొట్టకూడదంటుంది. కోపంతో రాజా కోటవదలి వెడతాడు. మాలను వివాహం చేసుకోడానికి తెల్లదొర సిద్ధమయ్యాడని దుబాసీద్వారా విన్న దేవరాయలు యువరాజుతో కలసి పరివారంతోపాటు భాగవతుల వేషంలో తెల్లవాడికోట చేరుకుంటాడు.

మాలను రక్షించే ఆతృతలో యువరాజు మళ్లీ శత్రుహస్తాల్లో చిక్కుకుంటాడు. ప్రమాదాన్ని గ్రహించిన దుబాసీ దేవరాయలను పరివారాన్ని కోటదాటిస్తాడు. అదేసమయానికి అచ్చటికి చేరిన పెద్దదొర చిన్నదొరపై కోపించి అతన్ని మరో క్యాంపుకు పంపివేస్తూ, సువర్ణగిరి స్వాధీనం చేసుకోడానికై తన బలగంతో హఠాత్తుగా కోటను ముట్టడిస్తాడు. కోటలో మంత్రి మహారాణిని మట్టుబెట్టి తెల్లవాడికి స్వాగతం చెప్పడానికి సిద్ధమవుతాడు.

తెల్లవాడి చేతుల్లో చిక్కిన యువరాజు కోట నెలా రక్షించుకొన్నదీ, మంత్రి ప్రయత్నాలను సునందా, విక్రమ్‌లు ఎలా భంగపరిచేదీ, చివరకు సత్యానికే జయం ఎలా లభించేది వెండితెరపై చూచి ఆ న ం ది ం చ ం డి.

★

★ పాటలు ★

పాట నెం. 1

రచన : జి. కె. మూర్తి　　　　పాడినవారు : పి. జానకి



పల్లవి : ఆగేవదేరా – దాగేవదేరా
జాగేలరా, ఓనాదొరా
దావేరా. నేవేచిఉన్నానురా
॥ఆగేవదేరా – దాగేవదేరా॥

చరణం : తొలిసారి నీవూ, పిలకించి
నావే – తిలకించి నా మేను
పులకించినావే
కనిపించినీవూ – కలలోపలా
మూగమదిలోన రాగాలు
ఒలికించినావే ॥ఆగేవదేరా॥

చరణం : చిరుగాలివీచే, విరజాజి పూచే... చెలికాడ నాచూపు
నీదారి చూసే దూరాన నిలిచేవు, దరిచేరవా... నిన్ను
తలచేను పిలచేను దోబూచులాడా　　　　॥ఆగేవదేరా॥

పద్యం నెం. 2

రచన : జి. కె. మూర్తి　　　　పాడినవారు : మాధవపెద్ది సత్యం

రాజబాబు : భండనమందు దుండగుల బెండులు బెండ్లగ చెందివేతునే
వండగ బూనినాన, పదివందల కుండలు ముక్కలౌ
తిండికి కోరుచున్న మనతో తొడగొట్టెడివాడే లేడు
యీ కండలు యొండియున్నను అఖండుడ భీమ
సముండనే, చెలీ !

పద్యం నెం. 3

రచన : జి. కె. మూర్తి　　　　పాడినవారు : పిఠాపురం నాగేశ్వరరావు

బాలకృష్ణ : రాలను చేతనుంచక బిరాన ఒకే ఒక గంతుతోడ
సముద్రాలను దాటివేయు మగధీరుడ చెట్లను పీకివేయ
లోకాలను కాలరాచెదను కొంపలు కాల్చెద అంజ
నేయుడన్
వాలము లేదుగాని కరవాలము ఉన్నది చూడవే చెలీ !

పాట నెం. 4

రచన : జి. కె. మూర్తి పాడినవారు : స్వర్ణలత మాధవపెద్ది సత్యం,
పిఠాపురం నాగేశ్వరరావు



పల్లవి : బంగారు బొమ్మయిదీ...
రంగైన రెమ్మయిదీ...
రంగేళిరాయుడికే రాణి
నన్నదీ – ఈ లేనడుము
కదిలీ ఆడినదీ నడకే నాట్య
మన్నదీ ..
రాజబాబు : అందములోనా
ఇంద్రుడనే...
బాలకృష్ణ : చందములోనా
చంద్రుడనే...
రాజబాబు : రమ్మంటే, వస్తానే ... ...
బాలకృష్ణ : పొమ్మంటే, చస్తానే ... ...
వాణిశ్రీ : నాసొగసు దోచుకునే సొగసరివాడూ
మీసమున్న మొనగాడే నా జతగాడూ – యీడైనోడు తోడైనోడూ
యిద్దరిలోన ఎవడున్నాడు ?
రాజబాబు : బంగారు బొమ్మయిదీ ...
బాలకృష్ణ : రంగైన రెమ్మయిదీ ...
ఇద్దరు : రంగేళి రాయుడికే రాణినన్నది ...
ఈ లేనడుము కదలి ఆడినదీ... నడకే నాట్యమన్నది ...

రచన : జి. కె. మూర్తి పాట నెం. ౫ పాడినవారు - పి. సుశీల

పల్లవి : రాగాల తేలించరావా... అనురాగాలదొర నీవెకావా ...
చరణం : మల్లెలమాలలు మత్తొలికించే – చల్లనివెన్నెల ఝుల్లనిపించే
ఉల్లము నీకై పల్లవి పాడే... నల్లని నాస్వామి రారా,
అల్లరి చేసేవేమీ – అలన మెల్లన చెంతకు రావా ॥రాగాల॥
చరణం : కొప్పునజాజులు కులికేవేళా – కన్నుల కాటుక కరిగే వేళ
మనసున కోర్కెలు మరిగే వేళా – ఒంటిగవున్నానురా
నిన్నేరమ్మన్నానర–సొగసుగ విలిపిగా నవ్వగరావా ॥రాగాల॥

పాట నెం. 6

రచన : సి. నారాయణరెడ్డి　　　పాడినవారు : పి. సుశీల, జేసుదాసు



అతడు : నీ సొగసే నిగనిగలాడి
నిండిపోయెను నాలోనా
ఆమె : నీవలపే జలజల పొంగి నిల
చెను నా లోనా...
అతడు : అల్లనవ్వాగే పూలలో, నీ
చల్లని నవ్వులు విరబూసె
ఆమె : కోరికలే పులకించీ, కొమ్మ
లుగా పెనవేసే
అతడు : కనులే కలిసే ...
ఆమె : కలలే తెలిసే ॥నీ సొగసే॥
అతడు ఆమె : నీ నయనమ్ముల నీడలో, నా - ప్రాణము గానము
చేసెనులే
అతడు : నీ కురులు తాకగానే - నిలువెల్లా పొంగెనులే
ఆమె : మనసే విరిసే
అతడు : మరులే కురిసే ... ॥నీసొగసే॥

పాట నెం. 7

రచన : టి. కె. మూర్తి　　　పాడినవారు : మాధవపెద్ది సత్యం.
పితాపురం నాగేశ్వరరావు

ఒరే ఒరే ఒరే ఒరే - ఓరోరి నీచా - ఓరోరి మ్లేచ్ఛా
మేకవన్నె పులివన్నె సంగతీ - మాకు తెలుసురా తుచ్ఛా
॥ఒరే ఒరే ఒరే ఒరే॥

మింగడానికి మెతుకే లేక - ముష్టికొచ్చినావా,
నువ్వా ముష్టికొచ్చినావ్వా
పచ్చదనాల నేలను చూసీ - నోరే ఊరిందా
నీకూ నోరే ఊరిందా

గంగిగోవు మా భారతావనీ
మింగవచ్చినావా నీవూ మింగవచ్చినావా ?
ఆదరించినా - వారినేనీవూ ...
ఆరగించగా ఎంచావా ?
కనికరించిన కంటిలోపలే - కారం జల్లగ జూసేవా ?
అన్నం తిన్న యింటికేనీవూ ...
కన్నం వెయ్యగ వచ్చావా ?
మతం మారినా మమతమారునా
ఒక్కతల్లికే, పుట్టినామురా
వేషం భాషా వేరైయున్నా రక్త మొక్కటే...
మాలో మాకు పేచిపెట్టి దొరవై పోలేవూ
క్షమచూపించే గుణంమాదనీ - లోకువ చేస్తావా ?
హద్దు మీరితే వీరభద్రుని మించి చలించేము —
నక్కజిత్తులూ చిత్తుచేసి, నీడొక్క చీల్చుతాము
॥ఒరె ఒరె ఒరె ఒరె॥

పాట నెం. 8

రచన : శ్రీశ్రీ

పాడినవారు పి. సుశీల



పల్లవి : మామా మైకమా ...
మామా క్షేమమా
పిచ్చిమామ ... తెల్ల
మామ ...
చందమామ ... కుశ
లమా ?

చరణం : నారికేళపాకమా...
నాగుతో సరాగమా
విషమే అమృతమా ... నిజమే నిష్ఠురమా

పరాయి వాడివోయి తెల్లమామా
బడాయి కూడదోయి కల్లమామా ॥మామా మైకమా॥

చరణం : నిప్పుతో వివాహమా – తప్పుకో పిశాచమా
భారత నారినోయ్ – నీకే మారినోయ్
దురాశ ఏలనోయి దొంగమామా
నిరాశ తప్పదోయి పిచ్చిమామా ॥మామా మైకమా॥

పాట నెం. 9

రచన - సి. నారాయణరెడ్డి   పాడినవారు ఎల్. ఆర్. ఈశ్వరి

నురుగులెత్తే వయసు – పరుగులెత్తే సొగసు
గంధర్వలోకాల కదలివచ్చిందిరా —

పల్లవి : బలేగా వున్నది – మజాగా వున్నది —
నీ అందాల మధుబాల ముందున్నది —

చరణం : కమ్మని మధువూ కలకల నవ్వింది —
కన్నియ మనసూ గలగల దూకింది —
నిన్నే నిన్నే చూసీ – నీకన్నులలో గురిచూసీ —
ఎన్నో ఎన్నో వన్నెలచిలుకలు రమ్మన్నవీ ॥బలేగా॥

చరణం : ఇంద్రుడవైతే రంభను నేనేరా ...
చంద్రుడవైతే తారను నేనేరా ...
అందాలన్నీ దూసీ నీముందటు రాసులు పోసీ...
అందుకె అందుకె సుందరి అందెలు సైఁ అన్నవి ॥బలేగా॥

పాట నెం. 10

రచన - జి. కె. మూర్తి   పాడినవారు - పి. బి. శ్రీనివాస్, సుశీల

ఆమె : నీవే – నేను ... నీవే – నేనూ
యికనీవు వేరనీ నేను వేరనీ మాటలేనే లేదు —

అతడు : నింగివినీవూ - చంద్రుడనేను — నీలోననే - దాగేను —

ఆమె : చంద్రునిలోని - చంద్రికనేనై — చక్కిలిగింతలు పెడతాను

అతడు : నీలి నగం - నీవైతే — మబ్బయి నీపై వ్రాలేను

ఆమె : మబ్బయితే మెరుపునై — నీలో నేనే కదిలేను ॥నీవే నేను॥

ఆమె : మురళివి నీవు - రవళిని నేను—నీలోననే - మ్రోగేను —

అతడు : పల్లవినీవూ - పాటను నేనూ—ఉల్లములో నిన్ను దాచేను

ఆమె : తరువయితే...

అతడు : లతనవుదూ —

ఆమె : పెనవేసుకోనీ - పూచేనూ —

అతడు : పూవయితే ...

ఆమె : తావినయీ ...

అతడు : నీలోననే నిలిచేను ... ॥నీవే నేను॥

... శుభం ...

-: నటవర్గం :-

శోభన్‌బాబు	...	గుమ్మడి
రాజశ్రీ	...	వాణిశ్రీ
రామకృష్ణ	...	ముక్కామల
రమణారెడ్డి	...	సత్యనారాయణ
రాజబాబు	...	బాలకృష్ణ

ప్రసన్నలక్ష్మి (రత్న)

లంక సత్యం, బొడ్డపాటి, జి. ఈశ్వరరెడ్డి, శివరాం
మండ్యాల, శశిభూషణ్, ఎ. వి. రాము
పద్మనాభాచారి, నరసింహులు, రవికుమార్
వింజమూరు, యడవల్లి, అన్నపూర్ణ, ఝాన్సీ
జానకి, వీరలక్ష్మి, కాకినాడ లక్ష్మి

— అతిథి నటులు —

జి. వరలక్ష్మి : యస్. వి. రామదాసు

విడుదల

ఆంధ్ర : అరుణా - ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్,
విజయవాడ

సీడెడ్ శ్రీ లలితా పిక్చర్సు, గుంతకల్

నైజామ్: పాలేశ్వర. సికింద్రాబాద్

మైసూరు శ్రీ నటరాజ్, బెంగుళూరు.

శ్రీ రామకృష్ణా ప్రింటింగు వర్క్సు, విజయవాడ-2 (ఫోన్ : 4062)